**MR - 25**

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

తరగతి : 10 ] (గరిష్ఠ మార్కులు : 100) [ సమయం : 3.15 ని॥లు

---

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3 గంటలు సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

---

<u>విభాగం - 1</u>

**I. <u>అవగాహన - ప్రతిస్పందన</u> : (32 మార్కులు)**

1) క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 8 = 8**

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిల్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

(లేదా)

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గురువవుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

2) ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి , భావాన్ని రాయండి. **1 × 8 = 8**

తన దేశంబు స్వభాష నైజమతమున్ ........................

..................................................................

..................................................................

.................................. దేవా! భక్త చింతామణీ!

(లేదా)

**[ Turn Over**

తన చూపంబుధి మీఁదఁ జాచి ......................

..................................................................

..................................................................

.................... పయికిం గుప్పించి లంఘించుచోన్

3) రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి. **4 × 2 = 8**

అ) "శివధనస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త" అని జనకుడు అన్నాడు.

ఆ) రామలక్ష్మణభరతశత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

ఇ) ఎన్ని ఉన్నా సంతానం లేదన్న చింత దశరథుణ్ణి కుంగదీసింది.

ఈ) దుష్టురాలైన తాటకను వధించమని రాముడితో విశ్వామిత్రుడు అన్నాడు.

4) క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయి పటేల్ స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనానికి గట్టి కృషిచేసి సఫలుడైన ప్రముఖుడు. అంబేద్కర్‌ను డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా నియమించుటలో ముఖ్య పాత్ర పోషించాడు. భారత రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా పనిచేశాడు. గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో పటేల్ గారి విగ్రహాన్ని నిర్మించి, 2018 అక్టోబర్ 31న ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఏకత్వ చిహ్నము) అని పిలుస్తున్నారు.

ప్రశ్నలు : **4 × 2 = 8**

అ) భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడు ఎవరు ?

ఆ) ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మన్ ఎవరు ?

ఇ) సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి ఏ పేరు పెట్టారు ?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## విభాగం - 2

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 4 = 12

5) 'మాతృభావన' పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను తెల్పండి.

6) 'మా ప్రయత్నం' పాఠం ఆధారంగా 'పీఠిక' అనే సాహిత్య ప్రక్రియను వివరించండి.

7) 'మంథర' పాత్ర స్వభావాన్ని రాయండి.

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24

8) 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు' దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

(లేదా)

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

9) రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

(లేదా)

సీతాపహరణం జరిగిన విధానాన్ని వివరించండి.

10) చూడాకర్ణుడు, వీణాకర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో రాయండి.

(లేదా)

సముద్రలంఘనం పాఠంలో హనుమంతుని శక్తియుక్తులను వర్ణించిన కవిని ప్రశంసిస్తూ అతని రచనలు చదవమని సలహా ఇస్తూ మిత్రునికి లేఖ రాయండి.

## విభాగం - 3

## III. భాషాంశాలు : (32 మార్కులు)

11) మానవా! నీ ప్రయత్నం మానవా!

ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి.

12) క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి ఏ పద్య పాదమో రాయండి. 2

అనలజ్యోతుల నీ పతివ్రతలc బాపాచారులై డాయు భూ

13) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.

అ) <u>పారావారం</u>లో నీరు త్రాగుటకు పనికిరాదు.

గీత గీసిన పదానికి అర్థం రాయండి. 1

ఆ) <u>వంచనం</u> చేయాలనే ఆలోచన తప్పు.

గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి. 1

ఎ) మేలు బి) మౌనం సి) మోసం డి) మమకారం

14) అ) <u>అనలం</u>తో ఆటలాడరాదు

గీత గీసిన పదానికి పర్యాయపదం రాయండి. 1

ఆ) <u>కౌముది</u> మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1

ఎ) నక్షత్రం – తార బి) వెన్నెల – చంద్రిక

సి) చీకటి – తమము డి) ఆకాశం – నభం

15) అ) <u>న్యాయము</u> తప్పి ప్రవర్తించకూడదు. 1

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.

ఆ) హనుమంతుడు <u>సముద్రము</u> ను లంఘించాడు

గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి. 1

ఎ) సాజము బి) సత్తువ

సి) సంద్రం డి) సందియం

16) అ) రాయలేలిన **రతనముల** సీమ రాయలసీమ. 1

గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.

ఆ) అందరికీ **సంతసం** కలిగేలా మాట్లాడటం మంచిది. 1

గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి రాయండి.

ఎ) స్థలం  బి) సహజం

సి) స్నేహితుడు  డి) సంతోషం

17) సముద్రతీరంలో **ముత్యపుచిప్ప** దొరికింది. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.) 1

18) **'అతి + అంత'** - సంధి పదాలను కలిపి రాయండి. 1

19) కొన్ని దేశాలు **మదోన్మాదము**తో రెచ్చిపోతున్నాయి. 1

(గీత గీసిన పదానికి సంధిని గుర్తించి విడిగా రాయండి)

ఎ) వృద్ధిసంధి  బి) సవర్ణదీర్ఘ సంధి

సి) గుణ సంధి  డి) యణాదేశసంధి

20) తల్లిదండ్రుల **చరణద్వంద్వంబులకు** నమస్కరించాలి. 1

గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని రాయండి.

21) శ్రీరాముని కీర్తి **నలుదెసలు** వ్యాపించింది. 1

గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.

22) కింది పదాలలో అవ్యయీభావ సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1

ఎ) కలువకన్నులు  బి) సూర్యచంద్రులు

సి) గంగానది  డి) ఆబాలగోపాలం

23) గురువుగారి ఉపదేశంతో నాకు కనువిప్పు కలిగింది. 2

(ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి.)

24) 'కళ్ళలో నిప్పులు పోసుకొను' 2

(ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి.)

25) 'పురిటిలోనే సంధి కొట్టడం' – ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారు. 2

క్రింది ప్రశ్నకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 1

26) ఇఁక నా కిక్కడ వసింపఁ తగదు

ఈ వాక్యానికి సరి అయిన ఆధునిక భాషాపరివర్తనం గుర్తించి రాయండి.

ఎ) ఇచ్చోట వసించ తగదు

బి) ఇక నాకు వసించ యుక్తం కాదు

సి) ఇంక నేనిక్కడ నివసించడం మంచిది కాదు

డి) ఇక్కడ వసించడం తగినదా?

27) వెన్నెల అంతట వ్యాపించింది. 1

(వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

28) క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1

ఎ) చదివినా బి) చదవక సి) చదువుతూ డి) చదివి

29) చిన్నయసూరి నీతిచంద్రికను రచించాడు. 1

(ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.)

30) భరత్‌భూషణ్ ఫోటోలు తీశాడు. 1

(ఈ వాక్యం కర్మణి వాక్యంగా ఇలా ఉంటుంది)

ఫోటోలు భరత్‌భూషణ్‌చే .................. ఖాళీని పూరించండి.

[ Contd... 7th

31) దయచేసి నన్ను కాపాడు – ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1

32) 'భళా! నీ విజయం ఒక అద్భుతం' – ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1

33) మీరు ఎవరి కోసం వచ్చారు ? 1

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి, విడిగా రాయండి.)

ఎ) విధ్యర్థకం బి) సందేహార్థకం

సి) ప్రశ్నార్థకం డి) అనుమత్యర్థకం